# FORUM FOR A BETTER HYDERABAD

"CHANDRAM" DECCAN ACADEMY,St. No. 12, Himayatnagar, Hyderabad-500029
Mobile: 9030626288, Fax: 0091-40-27635644, E-mail: betterhyd@yahoo.co.in Website: www.hyderabadgreens.org (Regd.339/03)

# &

# Civil Society Organisations

---

## గ్రీన్ మేనిఫెస్టో విడుదల చేసిన ఎఫ్ బి హెచ్

**హైదరాబాద్, నవంబర్ 13:** రానున్న ఎన్నికలను ఉంచుకొని వివిధ రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలను రూపొందిస్తున్న తరుణంలో ప్రజలు, ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన అంశాలపై ఆయా పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ కోరుతోంది. ఆయా అంశాలపై తీసుకోబోయే చర్యలను తమ మేనిఫెస్టోల్లో ప్రకటించాలని డిమాండ్ చేస్తోంది. మంగళవారం నాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో ఎఫ్ బిహెచ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

1. **వాతావరణ మార్పు:** తెలంగాణలో తీవ్రమైన వేడితో కూడిన వేసవికాలాలు, మారుతున్న వర్షపాత ధోరణులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, తరచుగా తీవ్రమైన కరువు, వలసలు లాంటివి ఈ ప్రభావాల్లో ఉన్నాయి.

2. **శక్తి ం పునరుత్పాదక శక్తి:** పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను పెంచుకోవడం, డిమాండ్‌ను మరింత సమర్థంగా నిర్వహించుకోవడం అత్యవసరం. శిలాజ ఇంధనాల ఉపయోగం, ప్రత్యేకించి బొగ్గు, ఇతర వనరుల శక్తి వినియోగంపై పార్టీలు ఒక విధానాన్ని రూపొందించాలి. రూఫ్ టాప్ సౌర శక్తిని ప్రోత్సహించాలి.

3. **నీటి వనరులు:** హైదరాబాద్ నీటి అవసరాలను తీర్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో మెట్రో పాలిటన్ ప్రాంత నీ టి వనరులను కాపాడాలి. అన్ని ప్రాంతాల వారికి నాణ్యమైన తాగునీరు లభ్యమయ్యేలా చూడాలి. హైదరాబాద్ ఎంత చిన్న వర్షం పడినా వరదలకు గురవుతోంది. వరద నీటి సేకరణ, దాని సమర్థ వినియోగానికి నగరవ్యాప్త ప్రణాళిక అవసరం. విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తతతో ఉండాలి. మూసీ నదిలో చేరే కాలుష్యంతో రక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. అపార్టుమెంట్లు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలలో వ్యర్థాల శుద్ధి కేంద్రాల వ్య వస్థను తప్పనిసరి చేయాలి. భూగర్భజల మట్టం క్షీణించకుండా తగు చర్యలు తీసుకోవాలి. వాననీటి సంర క్షణను తప్పనిసరిగా అమలు చేయాలి. WALTA చట్టం కఠినంగా అమలు చేయాలి.

4. **నీటి కాలుష్యం:** రసాయనిక ఎరువులు, పురుగుమందుల భారీ వినియోగం, మురికి నీటిని, పారిశ్రామిక వ్యర్థ జలాలను నీటి వనరులలోకి విడుదల చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత కోసం రసాయనాల ఉపయోగం మొదలైనవి నీటి కాలుష్యానికి కారణం. జలాశయాలు కలుషితం కాకుండా చూడాలి. నీటి నాణ్యతను కాపాడాలి.

5. **శబ్ద కాలుష్యం:** సామాన్య ప్రజానీకం అధిక డెసిబెల్ శబ్దాలకు నిరంతరం గురవుతున్నారు. ట్రాఫిక్‌తో పాటు సామాజిక, మతపరమైన కార్యకలాపాలు కూడా శబ్ద కాలుష్యాన్ని అధికం చేస్తున్నాయి.

6. **వాయు కాలుష్యం:** నగరంలో వాయు కాలుష్య స్థాయిలు ఆరోగ్యానికి హాని కలిగించేవిగా మారాయి. వ్యాపారం సులభతరం చేయడానికి అంటూ నిబంధనలను సరళీకరించిన కారణంగా పారిశ్రామిక, వాహన వాయు కాలుష్యం వేగంగా పెరుగుతోంది. పారిశ్రామిక, వాహన ఉద్గార నిబంధనలను సమగ్రంగా పరిశీలించడం అత్యవసరం.

7. **రవాణా:** నగర రవాణ అవసరాలను తీర్చటానికి TSRTC, MMTS, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం (BRTS) వంటి ప్రజా రవాణా సేవలను తగినంతగా కల్పించాలి. వివిధ బస్, రైల్ స్టేషన్ల మధ్య ఫీడర్ సేవలను అందించాలి. సైక్లింగ్‌ను ప్రోత్సహించాలి. మతపరమైన కట్టడాలతో సహా రోడ్లపై ఏవిధమైన అడ్డంకులు లేకుండా చూడాలి.

8. **నడవడానికి హక్కు:** సురక్షిత నడకకు వీలుగా ఫుట్ పాత్, రహదారి క్రాసింగ్ వంటి మార్కింగ్ ఉండాలి.

9. **మునిసిపల్ సాలిడ్ వేస్ట్:** వ్యర్థాలను తగ్గించేందుకు, వాటి నిర్మూలనకు, రీసైక్లింగ్ కు తగు చర్యలు తీసుకోవాలి. భూగర్భ జలాలు, మట్టి నాణ్యత ను రక్షించడానికి ల్యాండ్ ఫిల్ డిస్పోజల్ ప్రమాణాలను పాటించాలి.

10. **జీవవైవిధ్యం, అటవీ సంరక్షణ:** తెలంగాణలో అటవీప్రాంతం 24.35 శాతానికి తగ్గిపోయింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మొత్తం విస్తీర్ణంలో అటవీప్రాంతం 9.48 శాతంగా మాత్రమే ఉంది. జాతీయ నిబంధనల ప్రకారం అటవీ ప్రాంతం 33.33% ఉండాలి. జీవజాలంతో పాటు పంటల వైవిధ్యాన్ని కాపాడుకోవాలి.

11. **బిల్ట్ మరియు నేచురల్ హెరిటేజ్ మరియు దక్కనీ రాక్ నిర్మాణాలు:** నగరం ప్రత్యేక విశిష్టతలను, 'ప్రపంచ నగరం'గా దాని విలక్షణతను కాపాడటానికి హైదరాబాదు బిల్ట్, సహజ వారసత్వాన్ని రక్షించుకోవాల్సిన అవ సరముంది. సహజ దక్కనీ రాక్ నిర్మాణాలను నోటిఫై చేయాలి. విధ్వంస కారకులపై చర్యలు తీసుకోవాలి.

12. **హౌసింగ్:** తెలంగాణలో శరవేగంగా చోటు చేసుకుంటున్న వలసలతో, మొత్తం జనాభాలో 40% మంది పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నట్లయింది. పేదలకు ఇళ్ళు నిర్మించేందుకు వీలుగా తగిన స్థలాలను కేటాయించాలి. మురికివాడల్లోని ప్రజలు జీవనోపాధి కోల్పోకుండా ఉండేందుకు వారికి సమీపంలోనే వసతి కల్పించాలి.

13. **మాస్టర్ ప్లాన్:** నగరంలో ప్రస్తుతం ఉన్న సుమారు 10 మిలియన్ల మంది ప్రజలను కాపాడుకునేందుకు పౌరుల ప్రమేయంతో కూడిన ప్లానింగ్ ఈ నగరానికి అవసరం. 2% వృద్ధిరేటుతోనే నగరం జనాభా 35 సంవత్సరాలలో రెట్టింపు అవుతుంది. ఆసక్తి, ప్రయోజనాలు కలవారందరి మధ్య చర్చలతో మరియు ప్రాంతీయ సర్వే ద్వారా ఒక సమీకృత హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ (HMR) మాస్టర్ ప్లాన్ తప్పనిసరి.

***ధన్యవాదాలతో...***

**(M. VEDAKUMAR)**
Chairman, Forum For A Better Hyderabad
Mobile: 9848044713
Email: vedakumar52@gmail.com

# FORUM FOR A BETTER HYDERABAD

"CHANDRAM" DECCAN ACADEMY,St. No. 12, Himayatnagar, Hyderabad-500029
Mobile: 9030626288, Fax: 0091-40-27635644, E-mail: betterhyd@yahoo.co.in Website: www.hyderabadgreens.org (Regd.339/03)

# &

# Civil Society Organisations

13.11.2018
Hyderabad

# గ్రీన్ మేనిఫెస్టో

## వాతావరణ మార్పు

శీతోష్ణస్థితి మార్పులు మానవ జాతి భవిష్యత్తు పై తీవ్రమైన ప్రభావం చూపే అత్యవసర పరిస్థితికి దారి తీస్తు న్నాయి. ఇటీవల ఐపిసిసి నివేదిక ప్రకారం, నేటి పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు మనకు 12 ఏళ్ల వ్యవధి మాత్రమే ఉంది. శీతోష్ణస్థితి మార్పులు తెలంగాణపై కూడా అమిత ప్రభావాన్ని కనబరుస్తున్నాయి. తీవ్రమైన వేడితో కూడిన వేసవికాలాలు, మారుతున్న వర్షపాత ధోరణులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, మరింత తరచుగా తీవ్రమైన కరువు, తీర ప్రాంతాలు జలయమం కావడం, శీతోష్ణస్థితి కారణంగా వలసలు లాంటివి ఈ ప్రభావాల్లో ఉన్నాయి. పర్యావరణ మరియు ఆర్థిక వ్యయాలు ప్రధాన సామాజిక మరియు ప్రజారోగ్య సమస్యలతో కలగలసి పెరిగిపోతున్నాయి. ఈ భయంకరమైన పరిస్థితులలో, శీతోష్ణస్థితి మార్పుల పట్ల వ్యవహ రించే విషయంలో రాజకీయ పార్టీలు తమ విధానాలను స్పష్టంగా వెల్లడించాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

## శక్తి + పునరుత్పాదక శక్తి

పునరుత్పాదక ఇంధన సామర్థ్యాలలో రాష్ట్రం స్థిరమైన పెరుగుదలను ప్రతిపాదించినప్పటికీ, ఈ రంగంలో పెట్టుబడులను పెంచుకోవడం, డిమాండ్‌ను మరింత సమర్థంగా నిర్వహించుకోవడం అత్యవసరం. స్వల్పకాలిక లాభాలు లేదా యాజమాన్య ప్రయోజనాల కోసం ఆరాటపడకుండా జాగ్రత్తపడుతూ, తెలంగాణ రాష్ట్రానికి అభివ ృద్ధి పరచడానికి ఒక సమగ్ర శీతోష్ణస్థితి స్నేహపూర్వక శక్తి విధానాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం. శీతోష్ణస్థితి మార్పు ముప్పు నేపథ్యంలో, శిలాజ ఇంధనాల ఉపయోగం, ప్రత్యేకించి బొగ్గు మరియు ఇతర సంప్రదాయ వనరుల శక్తి వినియోగంపై రాజకీయ పార్టీలు ఒక విధానాన్ని రూపొందించాలి. సంప్రదాయక విద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి చేసే విద్యుత్ డిమాండ్ ను తగ్గించడానికి పట్టణ ప్రాంతాలలో రూఫ్ టాప్ సౌర శక్తిని ప్రోత్సహించడం ద్వారా పునరుత్పాదక ఇంధనం దిశగా మారాలని కూడా మేము కోరుతున్నాం. తెలంగాణ రాష్ట్రంలో సూర్యకాంతి పుష్కలంగా ఉంది. శీతోష్ణస్థితి మార్పులను నిరోధించడానికి సౌరశక్తిని పూర్తిగా ఉపయోగించుకోవాలి.

## నీటి వనరులు

మానవ మనుగడకు అతి ముఖ్యమైన వనరు నీళ్ళు. అయితే, ప్రపంచ వ్యాప్తంగా కూడా నీటి అభద్రత కాలంలోకి మనం ప్రవేశిస్తున్నాం. శీతోష్ణస్థితి మార్పు కారణంగా, నదులలో నీటి లభ్యత, వర్షపాత ధోరణులు తీవ్ర మార్పులకు లోనయ్యాయి. దీంతో, సుమారు ఒక కోటి జనాభా కలిగిన హైదరాబాద్ వంటి పెద్ద నగరం నీటి అవసరాలను తీర్చడం ఎంతో పెద్దపని. దానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. గోల్కొండ ప్రాంతానికి నాలుగు శతాబ్దాలకు పైగా నీటిని అంది స్తున్నహుసేన్ సాగర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, ఫాక్స్ సాగర్ వంటి మెట్రో పాలిటన్ ప్రాంత నీటి వనరులను కాపాడాలి. అంతేగాకుండా, వివిధ నివాస, వాణిజ్య ప్రాంతాలకు అందుబాటులో ఉన్న తాగునీటికి సంబంధించి నిర్దేశిత కాల వ్యవధుల్లో సంపూర్ణ నాణ్యత విశ్లేషణను నిర్వహించాలి. సమానత్వానికి వీలు కల్పించేలా మురికివాడల వాసులతో సహా అన్ని ప్రాంతాల నివాసితులకు తాగునీరు లభ్యమయ్యేలా ఉండాలి.

ప్రతీ వర్షాకాలం హైదరాబాద్ నగరం ఎంత చిన్న వర్షం పడినా (2 సెం.మీ/ రోజుకు) వరదలకు గురవుతోంది. ఇది తీవ్రమైన ట్రాఫిక్ రద్దీకి, ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి దారితీస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి గాను వరద నీటి సేకరణ, దాని సమర్థ వినియోగానికి గాను నగరవ్యాప్త ప్రణాళిక అవసరం. వరద ముప్పు ఉండే ముంపు ప్రాతాలలో డ్రెయినేజీ సామర్థ్యం పెంచడం ద్వారా వరద నిర్వహణ వ్యవస్థలను మెరుగుపర్చాలి. విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తతతో ఉండాలి.

ప్రస్తుతం, నగరం నుంచి వెలువడే మురికి నీరంతా వివిధ నాలాల ద్వారా మూసీ నదిలో కలుస్తోంది. ప్రస్తుతం ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల సామర్థ్యం ఈ మురుగు నీటిని శుద్ధి చేసేందుకు సరిపోదు. అది భూగర్భ జలాలు, మూసీ దిగువ ప్రవాహంలో పంటలు తీవ్రంగా కలుషితం అయ్యేందుకు దారితీస్తోంది. ఈ ఆహారం, నీటి వినియోగం వ్యాధుల వ్యాప్తికి కారణమవుతోంది. అందువల్ల, నీటిని విడుదల చేయడానికి ముందు, తగిన ఉపరితల జల ప్రమాణాల ప్రకారం మురుగు నీటిని సరిగా శుద్ధి చేయటానికి అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి. శుద్ధి చేసిన నీటిని మళ్లీ ఉపయోగించుకునేందుకు మరియు ఇప్పటికే ఉన్న శుద్ధి కేంద్రాలపై భారం తగ్గించేందుకు వీలుగా అపార్టుమెంట్లు, వాణిజ్య సంస్థలు కూడా తమ ఆవరణల్లో వ్యర్థ జలాల శుద్ధి సౌకర్యాలను కలిగి ఉండాలి.

అంతేకాక, పారిశ్రామిక వ్యర్థజలాలను సరైన రీతిలోగాకుండా విచక్షణారహితంగా విడుదల చేయడం వల్ల నగరంలోని జల వనరులు తీవ్రంగా కలుషితం అయ్యాయి. అందువల్ల, ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక ప్రణాళిక అభివ ృద్ధి చేయాలి. పరిశ్రమలు వ్యర్థాల శుద్ధి కేంద్రాల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడాన్ని తప్పనిసరి చేయాలి.

వ్యవసాయం, పారిశ్రామిక, ఇంటి అవసరాల కోసం విస్త ృత వెలికితీత కారణంగా అన్ని చోట్లా భూగర్భజల మట్టం క్షీణించింది. హైదరాబాదులో భూగర్భజలాల కొరత సంక్షోభస్థాయికి చేరింది. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వాననీటి సంరక్షణను తప్పనిసరిగా అమలు చేయాలి. అందుబాటులో ఉన్న ఆధారాలను ప్రామాణికం చేయడం కూడా అవసరం. భూగర్భజాలాలను రక్షించడానికి గాను (WALTA) చట్టం కఠినంగా అమలు చేయాలి.

## నీటి కాలుష్యం

రాష్ట్రంలోని నీటి మరియు మురికినీటి నెట్ వర్క్ లు నిస్సందేహంగా ఆ రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైన సామాజిక వినియోగ ఆస్తులు అంటే అతిశయోక్తి కాదు. అవన్నీ ఆ రాష్ట్ర ప్రజలందరి అవసరాలను తీర్చేందుకు

ఉద్దేశించబడ్డాయి. అయితే నీటి కాలుష్యం మాత్రం...చెరువు, వాగు, నది....మంచినీటితో నిండిన దేన్నీ వదిలిపెట్టడం లేదు. వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల భారీ వినియోగం, పట్టణాల మురికి నీటిని, పారిశ్రామిక వ్యర్థ జలాలను నీటి వనరులలోకి విడుదల చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత కోసం రసాయనాల ఉపయోగం మొదలైనవి ఇందుకు కారణమని చెప్పవచ్చు. నగరం తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో జలాశయాల్లోకి కలుషితాలను విడుదల చేయడాన్ని రూపుమాపేందుకు తగు చర్యలు తీసుకోవడం ద్వారా నీటి నాణ్యతను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### శబ్ద కాలుష్యం

గతంలో శబ్ద కాలుష్యం పారిశ్రామిక కేంద్రాలకు మాత్రమే పరిమితమైనా, నేడు ఇది నివాస ప్రాంతాలకు కూడా వ్యాపించింది. వాహన ట్రాఫిక్ సామాన్య ప్రజానీకం అధిక డెసిబెల్ శబ్దాలకు నిరంతరం గురయ్యేలా చేస్తోంది. సామాజిక, మతపరమైన కార్యకలాపాలు కూడా అనియంత్రిత శబ్దాల ద్వారా ఈ సమస్యను మరింత అధికం చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా శబ్దం స్థాయి 45 డెసిబెల్స్ లోపుగా ఉండాల్సిన రాత్రి సమయంలో.

### వాయు కాలుష్యం

పట్టణాలు, నగరాల్లోని వాయు కాలుష్య స్థాయిలు ఆరోగ్యానికి హాని కలిగించేవిగా మారాయి. ప్రపంచంలోని అత్యంత కలుషిత 12 నగరాల్లో 11 భారతదేశంలో ఉన్నట్లు తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదిక పేర్కొంది. వ్యాపారం సులభతరం చేయడానికి అంటూ నిబంధనలను సరళీకరించిన కారణంగా పారిశ్రామిక, వాహన వాయు కాలుష్యం వేగంగా పెరుగుతోంది. పెరుగుతున్న కార్బన్ కాలుష్యం కూడా గాలి నాణ్యతను మరింత దిగజారుస్తోంది. కేన్సర్ నిపుణుల అభిప్రాయం ప్రకారం హైదరాబాద్ లో మహిళల్లో 20 శాతం ఊపిరితిత్తుల కేన్సర్ కేసులకు వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయి. వాయు కాలుష్య స్థాయిలలో తగ్గింపునకు పారిశ్రామిక, వాహన ఉద్గార నిబంధనలను సమగ్రంగా పరిశీలించడం అత్యవసరం.

### రవాణా

కొత్తగా ప్రారంభించిన హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ నగర ట్రాఫిక్ ఆందోళనల నుంచి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ రవాణా వ్యవస్థ క్షీణతకు అనేక కారణాలు ఉన్నాయి. ప్రస్తుత నగర పౌరుల అవసరాలను తీర్చటానికి ఇప్పుడున్న రవాణా వ్యవస్థ సరిపోదు. మరో వైపున అది తీవ్రమైన వాయు, శబ్ద కాలుష్యాలకు కారణమవుతోంది. రహదారిపై వాహనాల విపరీతమైన పెరుగుదల ట్రాఫిక్ రద్దీకి కారణమవుతోంది. ఈ సమస్యలకు పరిష్కారాలను అన్వేషించడం ట్రాఫిక్ నిర్వహణ దృష్టితో చూస్తే ఎంతో కీలకమైనది. భారీ వాహన ట్రాఫిక్ నుండి వెలువడే ఉద్గారాల సమస్యను పరిష్కరించడం దృష్ట్యా కూడా ముఖ్యమైనదే. అన్ని సమయాల్లోనూ రహదారులపై వాహనాల సంఖ్యను తగ్గించేందుకు TSRTC, MMTS, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం (BRTS) వంటి ప్రజా రవాణా సేవలను తగినంతగా కల్పించేందుకు ప్రణాళికలను రూపొందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ బస్, రైల్ స్టేషన్ల మధ్య ఫీడర్ సేవలను అందించేందుకు గాను చిన్న బస్సులు, షటిల్స్, ఆటో రిక్షాల కోసం తగిన ప్రాంతాలు, మార్గాలు, పార్కింగ్ సదుపాయాలను గుర్తించాలి. సురక్షితమైన సైకిల్ మార్గాలను ఏర్పరచడం ద్వారా సైక్లింగ్ ను ప్రోత్సహించాలి. మతపరమైన కట్టడాలతో సహా రోడ్లపై ఏవిధమైన అడ్డంకులు లేకుండా చూడాలి.

### నడవడానికి హక్కు

పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో పాదచారులకు జీవితం నరకప్రాయంగా మారింది. పన్ను చెల్లింపుదారుల డబ్బు లో అతి తక్కువ మొత్తాన్నే పాదచారులకు ప్రాథమిక భద్రతా చర్యలు కల్పించే దిశగా వెచ్చిస్తున్నారు. సురక్షిత నడకకు వీలైన విధంగా ఫుట్ పాత్, రహదారి క్రాసింగ్ వంటి మార్కింగ్ చేయబడిన ప్రాంతాల కేటాయింపు లేని కారణంగా పాదచారులకు రోడ్లపై నడవడం సాధ్యం కావడం లేదు. ఈ నిర్లక్ష్యానికి చరమగీతం పలకాలి.

## మునిసిపల్ సాలిడ్ వేస్ట్

తెలంగాణ రాష్ట్రంలో చెత్త (వ్యర్థాలు) అనేది ఒక ముఖ్యమైన సమస్యగా మారింది. వ్యర్థాల సమస్యను పరిష్కరించడంలో, సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం అనేది విధానాలను ప్రభావవంతంగా అమలుచేసేందుకు అడ్డంకిగా మారింది. ఉత్పత్తి మరియు వినియోగ వ్యవస్థల ఉప ఉత్పత్తినే చెత్త (వ్యర్థాలు). ఇది వనరులను నష్టపోవడం కూడా. వ్యర్థాలను తగ్గించడానికి, నిర్మూలించేందుకు ఒక విస్తృత సామాజిక ఉద్యమం అవసరం. అదిలేకుండా ఈ సమస్యను పరిష్కరించలేం. భూమిలో పూడ్చివేత వంటి ప్రస్తుత డిస్పోజల్ విధానాల భారం తగ్గించుకునేందుకు గాను మునిసిపల్ వ్యర్థాల విభజన అమలు చేయాలి. సేంద్రీయ, జీవశైథిల్య వ్యర్థాలను కంపోస్ట్ చేయడం అనేది అవి ఉత్పత్తి అయ్యే స్థలాలకు చేరువలోనే జరగాలి. భూగర్భ జలాలు, మట్టి నాణ్యతలను రక్షించడానికి గాను ల్యాండ్ ఫిల్ డిస్పోజల్ కు సంబంధించి కఠినమైన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. అంతేకాకుండా, అవ్యవస్థీక ృత ఇ-వేస్ట్ రీసైక్లింగ్ రంగాన్ని సాంకేతిక, ఆర్థిక సహాయం అందించడం ద్వారా వ్యవస్థీకృతం, పునర్ నిర్మాణం చేయాలి. ఈ రంగానికి సంబంధించి ప్రభుత్వ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలి. ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీని తగు విధంగా అమలు చేయాలి.

## జీవవైవిధ్యం మరియు అటవీ సంరక్షణ

తెలంగాణ రాష్ట్రంలో ఒక అతిపెద్ద సవాలు జీవవైవిధ్యం నష్టం కావడం. తెలంగాణ స్టేట్ బయోలాజికల్ డైవర్సిటీ రూల్స్ 2015 వంటి ప్రధానమైన శాసనపరమైన విజయాలు ఉన్నప్పటికీ, మానవ జనాభాతో సహా జీవవైవిధ్యం అస్తిత్వ ముప్పును ఎదుర్కొంటున్నది. ఇటీవల ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, 1970 నుండి ప్రపంచ జీవవైవిధ్యంలో 60 శాతం నశించిపోయింది. తెలంగాణలో అటవీప్రాంతం 24.35 శాతానికి తగ్గిపోయింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మొత్తం విస్తీర్ణంలో అటవీప్రాంతం 9.48 శాతంగా మాత్రమే ఉంది. జాతీయ నిబంధనల ప్రకారం అటవీ ప్రాంతం 33.33% ఉండాలి. తెలంగాణలో అటవీప్రాంతాన్ని పెంచడానికి మనకు తగిన విధానాలు అవసరం. వాయు కాలుష్యం తగ్గించడానికి హైదరాబాద్, ఇతర పట్టణ జిల్లాలలో అటవీ ప్రాంతాన్ని మెరుగుపరచడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. తక్కువ నీటి వినియోగం, తక్కువ రసాయనాలు అవసరమైన చిరుధాన్యాల వంటి సంప్రదాయక పంట ధోరణులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ జీవవైవిధ్యం భద్రపరచాలి. హైదరాబాద్ నగరానికి సమీపంలోని గ్రామీణ అటవీ క్లస్టర్స్ కూడా పక్కదోవ పట్టకుండా చూడాలి. అవి దుర్వినియోగం కాకుండా చూడాలి.

## బిల్ట్ మరియు నేచురల్ హెరిటేజ్ మరియు దక్కనీ రాక్ నిర్మాణాలు

నగరం ప్రత్యేక విశిష్టతలను మరియు 'ప్రపంచ నగరం'గా దాని విలక్షణతను కాపాడటానికి హైదరాబాదు యొక్క బిల్ట్ మరియు సహజ వారసత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరముంది. సహజ దక్కనీ రాక్ నిర్మాణాలను నోటిఫై చేయాలి. వాటి విధ్వంస కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నగరవ్యాప్తంగా శిలారూపాలను రక్షించటానికిగాను చట్టవిరుద్ధ నిర్మాణాలు, సంబంధిత బ్లాస్టింగ్‌లను నిషేధించాలి.

## హౌసింగ్

తెలంగాణలో శరవేగంగా చోటుచేసుకుంటున్న వలసలతో, మొత్తం జనాభాలో 40% మంది పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నట్లయింది. అయితే, ఇలా వస్తున్న వారిలో పేదలు, అణగారిన వర్గాల వారికి సరైన వసతి కల్పించేందుకు ఎలాంటి ప్రణాళికలు లేవు. మురికివాడలను, దుర్భర జీవన పరిస్థితులను తొలగించి పేదలు ఇళ్ళు నిర్మించేందుకు వీలుగా తగిన స్థలాలను కేటాయించాలి. ఇప్పటికే ఉన్న మురికివాడల్లోని ప్రజలకు, వారు జీవనోపాధి కోల్పోకుండా ఉండేందుకు గాను, వారికి సమీపంలోనే వసతి కల్పించాలి.

## మాస్టర్ ప్లాన్

గత కొన్నేళ్ళలో హైదరాబాదు విశేషంగా అభివృద్ధి చెందింది. దానికి అవసరమైన సేవలపరంగా చూస్తే మాత్రం సుస్థిరదాయకం కానిదిగా ఉంది. నగరంలో ప్రస్తుతం ఉన్న సుమారు 10 మిలియన్ల మంది ప్రజలను కాపాడు కునేందుకు పౌరుల ప్రమేయంతో కూడా ప్లానింగ్ ఈ నగరానికి అవసరం. అంతేకాకుండా, ఇక మరింత అభివృద్ధి అవాంఛనీయం. సంవత్సరానికి తక్కువలో తక్కువగా 2% వృద్ధి రేటుతోనే నగరం జనాభా 35 సంవత్సరాలలో రెట్టింపు అవుతుంది మరియు నీటి సరఫరా మరియు వ్యర్థాల నిర్మూలన వంటి పౌర సదుపాయాలపరంగా నిర్వహించేందుకు వీల్లేనిదిగా మారిపోనుంది. ఇప్పటికే ఉన్న ప్రణాళికలు భవిష్యత్తులో ఉన్న సవాళ్లకు అసం పూర్ణం మరియు సరిపోనివి. ఈ అంశంపై ఆసక్తి, ప్రయోజనాలు కలవారందరి మధ్య చర్చలతో మరియు ప్రాంతీయ సర్వే ద్వారా ఒక సమీకృత హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ (HMR) మాస్టర్ ప్లాన్ తప్పనిసరి. అనియంత్రిత వృద్ధి ముప్పును మరియు విపత్తును తప్పించేందుకు ఆ మాస్టర్ ప్లాన్ ను అమలు చేయాలి. భూ వినియోగ నియంత్రణకుగాను నివాస, వాణిజ్య, పారిశ్రామిక ప్రాంతాలు, బహిరంగ స్థలాలు, పరిరక్షణ మండలాలను స్పష్టంగా ప్రకటించాలి.

***ధన్యవాదాలతో...***

**(M. VEDAKUMAR)**
Chairman, Forum For A Better Hyderabad
Mobile: 9848044713
Email: vedakumar52@gmail.com

**ASSOCIATED ORGANISATIONS:**

* APNAWATAN * COVA * CHATRI * APSA * CONCERNED CITIZENS * CHETANA SOCIETY * CITIZENS' FOR BETTER PUBLIC TRANSPORT * CHILDREN'S EDUCATION ACADEMY (CEA) * CHELIMI FOUNDATION * DECCAN DEVELOPMENT SOCIETY * IAAB, Hyd * THE RIGHT TO WALK FOUNDATION * GAMANA * HYDERABAD ACTION GROUP * HELP * INTACH, HYDERABAD CHAPTER * HUMAN WELFARE FOUNDATION * INSTITUTE OF ENGINEERS, A.P. * DECCAN ACADEMY * JANA VIGNANA VEDIKA * MOVEMENT AGAINST URANIUM PROJECT (MAUP) * MMTS TRAVELLERS GROUP * FORUM FOR A SUSTAINABLE DEVELOPMENT * PLANETARY SOCIETY OF INDIA * SAVE ROCKS SOCIETY * TARNAKA RESIDENTIAL WELFARE ASSOCIATION * TURAGA FOUNDATION * UMANAGAR RESIDENT'S WELFARE ASSOCIATION * UNITED FORUM FOR RTI CAMPAIGN * DECCAN COMMUNITY COLLEGE * FORUM FOR A BETTER VISHAKA * M.V.FOUNDATION * NAPM * UNITED FEDERATION OF RESIDENTIAL WELFARE ASSOCIATIONS (U-FERWAS) * BIRD WATCHERS' SOCIETY * SOUL (Save Our Urban Lakes) * SAVE LAKES SOCIETY, Hyd * ITMC (Its Time to Make a Change) * APEC GROUP * HERITAGE WATCH * V.K.DHAGE NAGAR WELFARE SOCIETY, Hyd * SAAKSHI (NGO) * SPEQL * DECCAN LAND *

***